COMMUNIST PARTY OF INDIA (MARXIST)
ANDHRA PRADESH COMMITTEE
H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

విజయవాడ,

ప్రచురణార్థం/ ప్రసారార్థం :

తేది : **16 ఆగష్టు, 2021.**

**మహిళలకు భద్రత కల్పించండి**
**రమ్య కుటుంబాన్ని ఆదుకోవాలి**

ఆగష్టు 15 స్వాతంత్ర్యోత్సవాలు జరుగుతున్న సమయంలోనే సీతానగరం దారుణం మరువక ముందే గుంటూరులో పట్టపగలు బీటెక్ చదువుతున్న దళిత విద్యార్థి (రమ్య) అతి కిరాతకంగా హత్యగావింపబడడం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగిస్తున్నది. ఈ హత్యను భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నది.

నిర్భయ చట్ట ప్రకారం దోషులను కఠినంగా శిక్షించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నది. అలాగే రమ్య కుటుంబానికి 20 లక్షల పరిహారం, రమ్య అక్కకి ఉద్యోగం ఇవ్వాలని, మహిళల భద్రతకు తీసుకోవాల్సిన చర్యలపై మహిళా సంఘాలతో తక్షణం ముఖ్యమంత్రితో సమావేశం నిర్వహించాలని కోరుతున్నాం.

ఇలాంటి ఘటనలు జరగకుండా రాష్ట్రవ్యాపితంగా ప్రభుత్వమే మహిళా సంఘాల సహాయంతో విస్తృత ప్రచారాన్ని చేపట్టాలని, మహిళా కమీషన్ రాష్ట్ర వ్యాపితంగా పర్యటించి నివారణకు, భద్రతకి అవసరమైన సిఫార్సులు చేయాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నది.

**(వి. శ్రీనివాసరావు)**

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి